

ఏకాంకిక

# షష్టిపూర్తి

"బుచ్చిబాబు"

★

ఇందులో

| | |
|---|---|
| | రంగారావు |
| | హనుమయ్య |
| సదాశివుడు | కమల |
| గుర్నాధం | పద్మ |
| ఆనందం | వరాలు |
| కేశవులు | శంకరయ్య |

ఒక పెద్ద హాలు. గోడకి రవివర్మ బొమ్మలు పెద్ద అద్దం— దానిముందు బల్ల. జార్లపడేందుకు బద్దీలుగల బెంచి, రెండు మూడు కుర్చీలు. వాటిలో ఒకటి పేముది. పడకకుర్చీ— క్రింద తివాచీలు, కొత్త చాపలు, మామిడాకు తోరణాలు, పూల గుత్తులు— పాతకాలపు గాజు దీపం బుడ్లు వ్రేల్లాడి వుంటాయి. గోడని అద్దం పక్కనే గోడ గడియారం వుంటుంది.

గుమాస్తా గుర్నాధం. గడియారానికి 'కీ' ఇస్తుంటాడు. వయస్సు, అరవై దాటివై. మాసిన పొడుగాటికోటు. పైన నిండుగా కప్పిన శాలువ, ముతక ఖద్దరు ధోవతి— అదీ వేషం. చామన ఛాయ. సన్నగా పొడుగ్గా వుంటాడు. కండ్లజోడు. జుట్టు అక్కడక్కడ నెరిసినా, పూర్తిగా వూడిపోలేదు.

'ఒకటి, రెండు, మూడు,' అంటూ అరవై సార్లు గడియారం కీ తిప్పుతాడు.

గుర్నాధం: అమ్మయ్యా— ఈ గడియారానికి షష్టిపూర్తి జరిగింది. ఇకనైనా తిరగాలి— (వాకిలి తోరణిలో కూని దీర్ఘం తీస్తూ పాడుతూండగా నౌకరు వరాలు, ప్రవేశించి అవీ ఇవీ చురుకుగా సర్దుతుంటాడు. కమ్మినా తలపాగా, గిరజాల జుట్టు, సైకిల్ కట్టు పంచి, వయస్సు నలభై ఐదు లోపు, కాలండర్ వైపు చూస్తాడు.)

వరాలు: అదేటండీ. క్రితం నెల, పదో తేదీ— కాగితాలు సించనాండి.

గుర్నా: అవున్రా వరాలు. గడియారం నిల్చిపోయింది. మేము కీ ఇస్తే తిరుగుతోంది. నువ్వు కాలెండర్

కాగితాలు చించితేగాని కాలంపడువదు. కానీ, ఎంత మంది వుండి ఏం లాభం— ఇంటో ఆడపిల్లలులేక పొయ్యాక. ఈనాడేగనక అమ్మాయి ఇలా లంటే ఎంత సందడిగా, ఎంత శోభాయమానంగా వుండేది. మనయ్యగారికి సర్వమూ ఇచ్చాడు.ఆ భగవంతుడు—ఆ ఒక్కలోటు మిగిల్చేశాడు. మనుషులకి మల్లేనే దేవుడుకి కూడా ఎవడైనా మరీ పచ్చగా వుంటే సహించ క్రా.

వరాలు:ఏమిటో లెద్దురు. ఆవిడున్నంత కాలం పండుగులేనేది.ప్రతిదానికీ దెబ్బలాట్లు,కీచులాట్లు జరుగుతుంటాయి. ఎంతుకు పెళ్లి చేసుకున్నామురా, దేవుడా అంటూ,రెండు చేతుల పడుంగాలకొట్టుకు.ఎవరూచూడకుండా,కూకుని అయ్యగారు ఏడవటం, మీరెరగందా,నేనెరగందా!

గుర్నా: ఒరేయ్—ఈ శుభసమయాన అమ్మిని మర్చి స్మరించకూడదు. ఆవిడ మహాఇల్లాలు. అదృష్టజాతకురాలు. ఆవిడ వల్లనే అయ్యగారికి ఈ దశపట్టి ఈ సన్మానం, షష్టిపూర్తి మహోత్సవం ఈ నాడు జరుగుతోంది. ఎటొచ్చీ,కళ్ళారాచూసి సంబరపడేందుకుచోటు కోక స్వర్గస్థురాలైంది.. ఏమోరా,స్వర్గంలో వున్న వారికి సర్వమూ కనిపిస్తూనే వుంటుందిట!.

వరాలు: వూరికే చూడటంమటుకేనాండి ,— మాటలు గట్రా వినపడ్డం కూడా వుండదు గందాండి, కొంపతీసి.

గుర్నా: (నవ్వుతూ) వోరువొక్కక్కో— గంభీర మైన నీ తుంటరి కంఠం ఒక్క స్వర్గంలోవాళ్లకేమిటి— నరకంలో వాళ్లకి కూడా వినబడి తీరుతుంది. సన్నాయి వాళ్లకి చెప్పావుట్రా. ఒరేయ్—అన్నట్లు అవధానేడిరా— సాయంకాలం పార్టీకి జంపకానాలూ,గ్లాసులు చెప్పావా ?

వరాలు: అవధాన్లు గంటముంగలొస్తానన్నాడండి! మూర్తం పదకొండున్నరకి గదంటండీ— ఇప్పుడింకా, ఎనిమిదేగా అవుతా—?

గుర్నా: ఇంట్లో జనం అలజడి లేదేంరా— ఈ పాటికి పెళ్లివంటూ వుండొద్దు .... అల్లుళ్లు, కోడళ్లు, కొడుకులు, వారివారి జనాలలోంచి వూడిపడలేదేమో.

వరాలు: ఏదండీ—అదంతా ఒంటాయన శంకరయ్య దయుండి. ఇవాళ మటుకు పొద్దున్నే ఐదింటికేలేచి ఇడ్లీ గట్రా రెడీ చెయ్యడం మూశానండి. ఫలహారాలు గట్రా అవితేగాని మట్లాలు తెగుస్తారంటండి. ఉండండి,లోని కెళ్లి ఇడ్లీ అయ్యి తెస్తానండీ....

గుర్నా: మంచి ఉపాయంగా—అందరూ ఒచ్చారుట్రా—? అంటే బంధుకోటి, దూరం దగ్గరవారు..........

వరాలు: నాకుమాత్రం తెలుసుద్దాండి.అయ్యలు అమ్మలు,కొనామంది దిగారంటండి., రాత్రి బండిలో శంకరయ్య ఒకడే సణుగుడు.ఒక చిన్నయ్య రాజాగారు రాలేదంటండి పట్నం మంచి అయ్యగారు శేత్రి, రెండు మూడు పాట్లు అడిగారంటండి.

గుర్నా: ఒస్తాడ్రా— తప్పకుండా ఒస్తావని, ఉత్తరంకూడా వ్రాశాడు. ఎఫ్. ఎల్ పరీక్ష యీమారు మూడో మారు చుట్టేంది.—అక్కడ చేసేదేముంది.—తక్షణం బైలుదేరి ఒస్తున్నానని వ్రాశాడు. మరో గంటలో దిగుతాడు.

వరాలు:అయ్యగారికి అరంటే భలే పాణం లెగండి.

గుర్నా: ఉండదుట్రా మరి!ఆఖరువాడు, పెళ్లికావల్సిన వాడు— చదువు పూర్తిచేసి ఉద్యోగం చెయ్యవల్సినవాడు, ఆరెండూ జరిగితే, అయ్యగారి భారం తీరిపోతుంది. ఇంక ఏబెంగావుండదు..

(శంకరయ్య రెండు పళ్లాలలో టిఫిన్ తెచ్చి బల్లమీద పెడతాడు..వంట మనిషి, కుండ వచ్చిన దుస్తులు— పైన తుండుగుడ్డ వయస్సు యాభై. కాస్త క్రాపింగ్ వుంటుంది. మరీ పాతకాలపు వాడు కాడు)

వరాలు:శంకరయ్యా—ఈ పొద్దు అరవై పళ్లాలో, తేవాలె టిఫిన్—అయ్యగారికి అరవై నిండినై గనక.

శంకరం: ఒరేయ్ వరాలూ—ఈ రోజేనా శంకరయ్యగారూ అనరా. ఎంత లేదన్నా నీకంటే వయస్సులో పెద్దముండవాణ్ణి. అరవై ఏ ఏమిటి— మరో ఇద్దరుహోటలు వాళ్ల సాయం ఒచ్చారుగా— నూటఇరవై మందికి టిఫిన్ తయార్. అయ్యగారికి అరవై వెళ్లి చాలా ఏళ్ళైందిలే.

గుర్నా: అదేమిటి శంకరయ్యగారూ— అరవై పూర్తికాలేదనే అనుకుంటున్నాం. వూళ్లో పెద్దలకి తెలిసింది. ఇంకా అరవై నిండకుండడానే షష్టిపూర్తి తల పెట్టారు.

శంక: మామామయుండేవాడు లెండి. అరవై దాటేందుకు ఆరేళ్లపట్టింది. ఇంక మా అత్తకి, ఎందరు పళ్లాడి, తొక్కల్లాగవసీ, తనకి మాత్రం— మొన్ననేగా నలభై యొచ్చె' అంటుంది.

గుర్నా: అయవయ్యో పడిలో పడ్డాక—ఏళ్ల వయసు ఎవరికీవుండదు. అవన్నీ ముఫ్ఫై యేళ్ల పైలా పచ్చీస్‌లో వున్న మనయ్యగారి పెద్దల్లుడు లేడూ....(అల్లుడు ఆనందం ఆవరిస్తూ ప్రవేశిస్తాడు. పైజామా— లాల్చీ—పైన తువ్వాలు. ముఖంతుడుచుకుంటాడు.వయస్సు నలభై ఆయన్ని చూసి, గుర్నాధం తమాయించి).... మన పెద్దల్లుడుగారులేడూ———

ఆనం: అమ్మ— తెల్లవారింది— ఏమిటిగుర్నాధం గారూ— నావయస్సు ఎంతని మీ 'వూహ'? మీ అయ్యగారి ముద్దుల కొమార్తెకు.— ఎప్పుడూ పాతికే అయితే నాకు మాత్రం నలభై ఏస్తాయేమిటి! భార్యా రత్నం పుట్టిన రోజు గుర్తుంచుకుని బహుమతులివ్వాలి కాని, వయస్సు మాత్రం గుర్తుంచుకోరాదు. మొగాడూ అంతే.

వరాలు: బాగా చెప్పారు.

గుర్నా : ఏడికెళ్ళావురేవోయ్—నువ్వెళ్లి హనుమయ్యని పిల్చుకురా— బోలెడు తంతుంది. ''మాఆవిడ పక్కవూరు బంధువు కరణంగారింటి కెళ్లింది. సాయంత్రానికొస్తానంది.

ఆనం: ఏదైనా ఎడ్లబండి పంపుదురూ. అందుకనే దూరపు బంధువులు ఎంత దూరంగా వుంటే అంత మంచిదన్నారు. (టిఫిన్ తింటూ) ఇంతకీ హనుమయ్యెవడూ?

గుర్నా:వూళ్లో పెద్ద. చలాకీదారు.వూళ్లో ఏ పెద్ద కార్యం తలపెట్టినా, అతని మీదుగా జరగాల్సిందే— ఆంజనేయులంతవాడు పనులు చేసుకురావడంలో— మామావుగారి షష్టిపూర్తికి సూత్రధారుడు అనుకోండి. పదు, వరాలూ. కరణంగారింటికి బండి పంపే వ్యవహారం చూడు. పోలిగాణ్ణి వెళ్లమను,— (వరాలు వెళ్లబోతాడు. సదాశివుడుగారి — కూతురు కమల ప్రవేశిస్తుంది.చిరాకు ప్రకటిస్తూ,. వయస్సు ఇరవైఆరు. నాజూకుగా కనబడుతుంది. ఎర్రటిఛాయ. మధ్య పాపిడి.. చెవులపై పడిన వెంట్రుకలను ఎగదోసి, వజ్రాల దిద్దులని ప్రదర్శిస్తుంది. అప్రయత్నంగానో ప్రయత్నపూర్వకంగానో)

కమల: వరాలు—నువ్వటూ ఇటూ వెత్తనాలకెడితే ఎల్లాగురా— ఇంట్లో వేడినీళ్లచుక్క లేదు. తలంటుకోవాలి— అప్పిని రమ్మను. పొయ్యి చూడు. ఇంకా నయం మావార్నికూడా తెచ్చానుకాను. నానా ఇబ్బందిగామా వుందిక్కడ! (అద్దంలో చూసుకుంటుంది.)

వరాలు: అదేటండి— అల్లాగంటారు. నాయన గారికి పెద్దలంతా మెచ్చి మర్యాద చేస్తుంటే చూడ్డానికొస్తిరి. ఈ పూటకి కాస్త వోపిగ పట్టండి. అన్నీ జరుగుతై. మంటెట్టినా— పదినిమిషాల్లో అప్పి దాని పిన్నమ్మ కూడా ఒస్తారు.

కమల: ఏమో బాబు, మాజబ్బల్‌పూర్ బంగ్లాలో హీటర్లున్నాయి. నౌకర్లున్నారు. ఇక్కడేముంది! సమయానికింత కాఫీ కూడా లేదు. మావారొస్తే నానా యాతనా పడుదురు.

(శంకరయ్య గబగబ కాఫీ కప్పులు తెస్తాడు. కమల కప్పుల్ని పరీక్షగా చూసి)

కమల: ఆహా! ఎంత బాగుందండి కప్పు. అంతా మురికే.(కాఫీ త్రాగి) కాఫీ ఏమో కుడితి. మావారొస్తే ఈ కప్పులన్నీ ఒక్కసారి బద్దలకొడుదురు.

ఆనం: అబ్బా అంతటి శూరుడేం! చెప్పేమాట విన్నప్పుడు, ఆయని నువ్వు మాత్రం చెయ్యలేవా ఏమిటి— మళ్లా నేల పాడవకుండా భర్త నెత్తినే, ఆకప్పుల విధ్వంసక నాట్యవిన్యాసం...ప్రస్తుతం ఆ కప్పు మాత్రం అద్దం మీదికి విసరకు. మళ్లా చూసుకునేందుకు వుండదు.

కమల : చాల్లెద్దు నువ్వూ ఏవేళా కోళామూనా.-



మీ వూళ్లో ఏముంది—నేనెరగనా ఏమిటి, పల్లెటూరు.

ఆనం: అవును మరీ బుర్రలు పగలకొట్టుకునేం దుకు మా చావడిలో పూల తొట్టెలు లేవు. బోడివూరు, లంచం ఇచ్చేవాడు ఒక్కడులేడు.

కమల: మేమేం లంచాలుచ్చుగుని గుణించామనా.

ఆనం: ఇంకా ఇచ్చి పనులు చేయించు కుంటారు గాని,- మీనాన్నలా.

గుర్నా: ఆమాట మాత్రం అనకండి, ఆనందం గారూ! మీ మామగారు పెద్దవ్యాపారస్థుడు. వారి చేతుల మీదుగా లక్షలు గడించాడు. లక్షలు ఖర్చు చేశాడు. వ్యాపారం అన్నాక ఒడు దుడుకులనేకం వస్తుంటాయి. వ్యాపారంలో లంచాలంటూ వుండవు. అవన్నీ గవర్న మెంటు ఉద్యోగులకే. ఉద్యోగి విషం తాగి చావాలన్నా మొదటి తారీకున కాని కుదరదు. అది పెలవుకాకుంటే—జీతంరాళ్లరాల్తయ్యి. తరవాతసావధానంగా చెప్పుకుందాం—వరాలూ! నువ్వు ఇంటి పనులు చూడు. నేనే వెడతా హనుమయ్య దగ్గరకి. పెద్దబ్బాయిగారు, ఇంకా లేవలేదా ?

(వరాలు వెడతాడు. కోడలు, పద్మ వస్తుంది. వయస్సు ముప్పై రెండు—ఎర్రసిల్కుచీర— తెల్ల జాకెట్టు వేసుకుంటుంది. మెళ్లో చాలా నగలుంటై. ముక్కుపుడక మెలితిప్పినజుట్టు ముడి— పెద్ద బొట్టు— కాస్త పాతకాలం మనిషిలా వుంటుంది)

పద్మ: మీ అబ్బాయిగారు ప్రొద్దున్నే లేచారు. హోటలుకెళ్లి టిఫిన్ తిని, అల్లా బెస్విన్ ఆడొస్తానని వాళ్ల మోటార్ సైకిల్ మీద వెంచేశారు.

గుర్నా: అదేమిటమ్మా! కేశవులుగారికి హోటల్‌కెళ్లే కర్మ ఏమొచ్చింది? శంకరయ్య లేడూ!

పద్మ: శంకరయ్య గుర్రెట్టి నిద్రపోతున్నాడు.

గుర్నా: ఇది మీ సొంత ఇల్లు కాదా ఏమిటి—నువ్వు కాస్త చెయ్యి చేసుకుంటె తప్పా.?

పద్మ: ఏమో ఏం ముట్టుకుంటే, ఏం ప్రమాద మొస్తుందో. పరాయిదాన్ని. ఇంటి యజమాని మామగారికే జరగనప్పుడు ఇంక నామాటె వరిక్కావాలి?

గుర్నా: అదేమిటమ్మా— మామగారికేం లోటు! శంకరయ్య, వరాలు, నేను,— అల్లుడుగారు కొడుకులు, కోడళ్లు, ఇంతమందుండగా...

ఆనందం: అంతేకాదు. మీలో గొప్ప విశేషం కూడా వుంది. వారికి అత్తగారి పోరంటూ లేదు.

కమల: మా అమ్మని అన్నవారు ఎంతకైనా తగు దురు, అల్లుళ్ల కట్నాలకోసం నగలన్నీ అమ్మి చ్చింది. సమయానికి లెక్క చేతి కందకపోతే.

పద్మ: నీకిచ్చిన గొలుసు, గాజుల జతలు మినహా సర్వస్వమూ ఇచ్చింది. ఏ మొచ్చింది మీనా న్నకి— చదివింపులే పదివేలు దాకా లాగాడట.

కమల: అవునుమరీ, పండగలకి అల్లుళ్లకి గడియా రాలనీ, కెమోరాలనీ, మోటరు సైకిళ్లని, గుంజికెళ్లిన డబ్బు ఎక్కడిదని!

గుర్నా: అమ్మాయిగారూ— మీరూరుకోవాలి. ఈ శుభసమయంలో గతం స్మరించ కూడదు. మీరు స్నానాలకెళ్లండి.

పద్మ: వజ్రాల దుద్దులెల్లావచ్చాయో —మేం ఎరగమా —మధ్య నాకెందుకు(వెడుతుంది)

కమల: ఈ కోడళ్లకి స్వంతింట్లోనూ లేదు అత్తింట్లోనూ లేదు వంట — పదండి పదండి — పందింట్లో బోలెడు జనం వున్నారు — చూసొద్దాం.( వెడుతుంది)

ఆనందం: నేను మాత్రం ఇక్కడెందుకు. క్లబ్బుకి పోయి, పేకాడుకుంటాను—బాజాల మోత వినగానే వచ్చేస్తాను సరా. ( వెడతాడు)

వరాలు: ఇంతకీ గుర్నాధంగారూ — అయ్యగారేరి?

గుర్నా: ఏ అయ్యగార్రా?

వరాలు: మనయ్యగారండి — పెద్ద

గుర్నా: యజమాని సదాశివుడు గారా! ఉదయానే లేచి నో మైలు నడిచి వచ్చే అల వాటుందిగా! పెద్దవాళ్ల అలవాట్లు మానుకో లేర్రా. ఈపూటైనా ఇంట్లో వుండకూ డదూ!

వరాలు: ఓగంట — ఈ కొడుకులు, కోడళ్ల సంబడంలో సతమతమవకుండా, ఏరేగా వుంటం సుఖం కాదటండీ.

గుర్నా: నోరునొక్కుకో — తగులడు.

( నోరు నొక్కుకొని వరాలు వెడతాడు. గుర్నాధం కొన్ని కాగితాల చిట్టాలు ముందు వేసుకొని లెక్కలు కడుతూంటాడు. రిపోర్టర్ రంగారావు ప్రవేశిస్తాడు. పాతికేళ్ల యువకుడు. మొహంలో సిగ్గు, బెదురు, అమాయకత్వం, లోక వ్యవహారాలలో పరిచయం తక్కువన్నదాన్ని సూచిస్తాయి. గుర్నాధంకి నమస్కారం పెడ తాడు).

రంగారావు: నమస్కారం.

గుర్నా: దయచెయ్యండి. అల్లా ఆ కుర్చీమీద కూర్చోండి.

రంగా: చాలా గొప్ప విషయం. మిమ్మల్ని కలుసు గునే అవకాశం కలిగింది — ఏకాంతంగా కొన్ని సంగతులు తెలుసుకొని మాపత్రికకు జీవితసంగ్రహం. మీకుటుంబ వివరాలు— మీరెల్లా సాధించింది—... స్వయంగా తెలు సుకు రమ్మని — ఎడిటర్ గారు ....నే ఇల్లారావటం — కొత్త — కృతజ్ఞతా పూర్వక వందనాలు.

గుర్నా: మీదే పత్రిక?

రంగా: ప్రజామోదం. త్రిశూలం అను పేరిట అప్పుడప్పుడు చిన్న వ్యాసాలు — ప్రముఖుల సంసారజీవితం గురించి — మీరు చూసి వుండరు. మీరు వ్యాపారంలో ఎల్లా ప్రవే శించారో మీ తొలి అనుభవాలు...

గుర్నా: నావా? ఫోర్తు ఫారం రెండేళ్లు ఫేల య్యాను.

రంగా: అవును. గొప్పవారందరూ పాఠాల్లో వెనకబడ్డవారే. తరవాత?

గుర్నా: మళ్లా మరో ఏడు చదివి — మళ్లా ఫేల య్యాను. ఆఖరికి నాలుగో ఏడు. పేపర్లు దిద్దిన మాష్టర్లందరికీ తలో అరటి గెలా ఇచ్చి ప్యాసయ్యాను.

రంగా: గురుదక్షిణ. వ్యాపారం మీదికి మీ బుద్ధి ఎందుకు, ఎల్లా మరిలిందో వివరి స్తారా—?

గుర్నా: బుద్ధిలేకనే నాయనా — వ్యాపారంలోకి దిగుత.

రంగా: దానికేం లెండి, మాడెస్టీ వల్ల — అనగా మా ఎడిటర్ గారికి ఇంగ్లీషు పదాలు గిట్టవు. నమ్రతవల్ల — అల్లా అంటారనుకోండి. ఉదారులు. ఎన్నో దానాలు చేశారట—ఎన్నెన్ని సంస్థలనో నిలబెట్టారట. ఎందరో బీద విద్యార్థులకు చదువులు చెప్పించారట — సమాజం మీసేవను కొనియాడింది — కొంత భోగట్టా పోగుచేశాను. అందుకనే ఈనాడు మీకీ సన్మానం తలపెట్టింది.

గుర్నా: నాకా నాయనా సన్మానం! ఒక్కొక్కమాట ఒక్కొక్క శూలంలా పొడుస్తోంది. మా ఆవిడ ముందు అంటేనా ప్రాణాలతో అవతలికి వెళ్లగలవూ? పిల్లికి బిచ్చం కూడా పెట్టడని ప్రతీతి.

రంగా: నవ్వించే మాటలాడతారని కూడా విన్నాను. చాలా హ్యూమర్ — హాస్యధోరణిలో ఛలోక్తులు విసురుతూ వుంటారుట.

గుర్నా: ఛలోక్తులా — చస్తుంటే హాస్యమా— అవునే, ఏవిధంగా సన్మానించదలచారట? డబ్బు! (సంజ్ఞ చేస్తాడు) పైకమకు. చూడు, నామొహం చూస్తే సన్మానింపదగిన వాడిలా వున్నానా? సరిగ్గా చూడు.

రంగా: ఇంకా నయం. కొత్త — వేళాకోళమైతే చెప్పలేనుగాని.

నరాలు: (పరుగెత్తుకుంటూ వస్తాడు) చొప్పున రావాలి గుర్నాథంగారు—మిమ్మల్ని నుంచున పళంగా తీసుకురమ్మన్నారు హనుమయ్యగారు మిమ్మల్ని, అయ్యగార్ని.

గుర్నా: ఎందుకురా....

నరాలు: ఏమో — నాకేం తెలుసుద్దండి.

గుర్నా: అయ్యగారేరా — ఇంకా రాలేదేం? మైలు నడిచిరావడానికి రెండుగంటలు కావాలిట్రా. పో — అల్లా కాలవరోడ్డంట చూసిరా పో.

నరాలు: ఆగండి. తొందర్లో ఒకదానికోటి చెప్పాను. అయ్యగార్ని కాదండీ—మిమ్మల్ని ఒక్కర్నే తీసుకురమ్మన్నారండి. పొరబాటు.

గుర్నా: టైమవుతోంది. జనం వచ్చిపడుతున్నారు. తొందరగా అయ్యగార్ని తీసుకురా.
(ఆనందం వస్తాడు—కోటు దూరంగా పడేసి రుమాలుతో మొహం తుడుచుకుంటాడు)

ఆనందం: మైగాడ్. క్లబ్ మూసేశారు. మామగారి షష్ఠిపూర్తి హడావిడిలో పడ్డారు మెంబర్లు. విరాళాలు పోగు చెయ్యడానికి గబ్బిలాలల్లే తిరుగుతున్నారట. ఏరీ మామగారు. పోస్టాఫీస్ నుంచి ఉత్తరాలు తీసుకొచ్చా.—ఇవిగో కట్ట. ప్రముఖులు పంపిన సందేశాలు. మరో రెండు కట్టలు పడున్నాయి. అవన్నీ హనుమయ్య పేరిటవున్నాయి. చదివి వినిపిద్దాం. కేకెయ్యండి.

గుర్నా: మేమూ ఇందాకనుండి వారి కోసమే చూస్తున్నాం. వెళ్లు నరాలు.

( నరాలు గంతేసి వెడతాడు )

ఆనందం:(కట్టలోని ఒక కాగితములాగిచదువుతూ, "నేను రాలేకపోయినందుకు చింతిస్తున్నాను. మీకీసన్మానం ఏనాడో జరిగిఉండాల్సింది.శుభాకాంక్షలు స్వీకరించండి. మధుమూర్తి అలహా బాద్."

(మరొకటి తీస్తాడు) "ఈ సన్మానం మీ కొక్కరికే కాదు. దక్షిణదేశ వ్యాపారసంస్థల నిర్వాహకులందరికీను. నూరు డిగ్రీలు జ్వరం లేకుంటే స్వయంగా వచ్చి శుభాకాంక్షలు తెలుపుకొందును. మిత్ర ఎండ్ మైత్రి ఎండ్కో—కొల్హాపూర్.

"నేటి వ్యాపారం దేశ ఆర్థిక జీవిత పురోగమనానికి ప్రథమ సోపానం—జాతికి వెన్నెముక అని చాటుతోంది మీ షష్ఠిపూర్తి. అంగీకరించినందుకు మాకూ, ఇదితలపెట్టిన వారికీ, నా కృతజ్ఞతలు. అమ్మాయి పెళ్ళి హడావిడిలో రాలేకపోయ్యాను. అమరయ్య టూబాకో మర్చెంట్."

గుర్నా:అయ్యగారికి ఎంత పలుకుబడి, ప్రతిష్ఠ వున్నవో తెలుస్తోంది. అమ్మాయి గార్లను కూడా రమ్మనండి. విని ఆనందిస్తారు. కమలమ్మగారూ— పద్మావతమ్మగారూ—

రంగా:తమరు కారా—సదాశివుడు గారు! క్షమించాలి. తమరే అనుకున్నాను......

గుర్నా:ఏమీ తప్పు మాట అనలేదుగా, క్షమించేటందుకు.

రంగా:వారిస్నేహితుల్ని బట్టే వారెట్లాంటివారో వూహించుకోవచ్చును, లెండి.

పద్మా: ఏమిటండీ—ఏరీ మామ గారొచ్చారా?

గుర్నా: వినండమ్మా, మామగార్ని వేనోళ్ళకొనియాడుతూ— కొనియాడతరమా — పొడబుద్ధేస్తోంది.—వచ్చిన సందేశ పరంపరలు ఇట్లా గివ్వండి. నే చదువుతాను. (తీసుకు చదువుతాడు)

"మిమ్మల్ని సన్మానించి, కొన్నివేలు ముట్టచెబుతున్నారని వినికిడి. సంతోషం. ఇంక మన అప్పులు తీరిపోతాయిలెండి. అప్పులవాళ్ళ పోరుతో మంచాన బడ్డాను. రాలేను. వడ్డీ విడిచెయ్యడం నే చెయ్యగల త్యాగం, ఏదో ఉడతా భక్తి—మీరు మరో అరవై పూర్తిచెయ్యాలనిదైవాన్నిప్రార్థిస్తాను.దాంతో బాకీ పూర్తిగా చెల్లిపోతుంది. సీతయ్య— సిమెంట్స్పైప్స్, సీతానగరం.హరీపిడీ దిమ్మదిరగ—వాడికి బాకీవుందా ఏమిటి?అయ్యగారు చెప్పారు కారు.

పద్మా:విరాళాలిస్తున్నారా!! ఏమాత్రం?

ఆనం:మామగారికి? చిత్రం.డబ్బున్నవారికేమళ్లా డబ్బా! ప్రజల మనస్తత్వం ఎవ్వరూ మార్చలేరు కదా. అయినా— మామగారు ఎందరికి ఎన్ని వేలుగుప్పలేదు:—!ఒక్కొక్కసమయంలో దివాళా కొచ్చినా, దాన ధర్మాల ఆనవాయితీ వదులుకోక, అప్పుజేసైనా,కొనసాగించి, ఖ్యాతి గడించాడు.నాకునచ్చింది. ఈగ్రామ ప్రజలందరినీ వక పంక్తిలో నిలబెట్టి షూట్చెయ్యాలని పథకం వేసుకొన్న నేను, అభిప్రాయం మార్చుకొనిజేజేలు చెప్తున్నాను.

పద్మ:వారిమీద అంతకోపం ఎందుకో!

ఆనంద: ఉదయానే పేకాటకి సిద్ధంకాని క్లబ్బు మెంబర్లని మరోలా సత్కరించడం నావల్ల కాదు. ఇంతకీ ఏమాత్రం?

రంగా: అసలు యాభై అనుకున్నారు. నిన్నటికి వో ముప్పయిపోగయిందిట.

పద్మ:అబ్బో—ముప్పయివేలే........

కమల: అవును నేను విన్నాను. ముప్పయివేలో గొప్పా ఏమిటి, మానాన్న చేసిన సేవకీ, త్యాగాలకీ... ఈ డైమండ్స్ దుద్దుల తాలూకు వో నాలుగొందలు బాకీ మిగిలింది—అది తీరిపోతుంది. మావారికిక బెంగుండదు.

పద్మ:అందుక్కాదమ్మా స్తోత్రపాఠాలు— మీ వారికి ఎన్నడో వాగ్దానం చేసిన స్కూటర్ కూడా ఈ ముప్పై వేలల్లో జమకట్టొచ్చా?

రంగా:మరొకటి విన్నాను. ప్రజలిచ్చిన సొమ్ము మళ్లా ప్రజలకే చేరాలన్న సూత్రంమీద, ఖాంలో ఏదో సత్కార్యానికివిరాళంగా వినియోగించ నిశ్చయించారని కూడా చెప్పుకుంటున్నారట. మా ఎడిటర్గారన్నారుస్మండి.
(ఆనందం, పద్మ, కమల, ఒక్కసారిగా 'ఆ' అని ఆశ్చర్యం ప్రకటిస్తారు)

గుర్నా:బాగుంది. వారట్లాంటి పనిచేస్తారని నాకు తెలుసు.లేకుంటే కీర్తికాంత భుజాన్నెక్కిస్వారీ చేస్తుందా. ఏ బరువైనా మొయ్యొచ్చు, కీర్తిభారం మొయ్యలేరు మరి—మరీ అరవైయేళ్ళ వయస్సుగల వృద్ధుడు—

నం:ఏంమాటలయ్యా, ఆ భారాన్ని పంచుగుని మోసేటందుకు మేమంతా లేమూ. వారో బుల్లితోట ఒకటుంది లెండి వూరవతల.దానికి నీళ్ళుపంపుపెట్టిస్తే, తోటా బాగవుతుంది. వారి కీర్తికాంత విహరించేటందుకు అదనూ చిక్కుతుంది.

కమల:అల్లా ఎల్లా నిశ్చయించుకున్నాడో— అడుగుతా నాన్నని. ఏడీ?— పిలవండి.

పద్మ:పోనీ, ఇంట్లో నలుగురం ఓ వారం పాటు ఆ మొత్తాన్ని చూసి ఆనందించి మాతో సంప్రతించి, ఆ పైన దానం చెయ్యొచ్చుగా. అంత తొందర కూడదు.

ఆనంద: ఆ సంప్రతింపులు మాతో జరుపక్కరలేదు. మేం పరాయి వాళ్లం. వారి కుమారులతో కూడబలుక్కోవచ్చుగా.

గుర్నా:అయ్యా! ఇది స్వార్జితం— దాన్నివారిష్టాను సారంగా వినియోగించుకోవచ్చు. ప్రజాక్షేమం కోసం ఖర్చుచేస్తే, దేశం మెచ్చుకుంటుంది.

కమల: లా పాయింట్లు తేకండి—అది నిజంగా సత్కార్యానికే వినియోగం అవుతుందంటే మాకూ సంతోషమే.

గుర్నా: కాక?

పద్మ:ఎన్ని చూడ్డం లేదు. సంపన్నులూ, స్థితిపరులూ, ప్రభుత్వమూ, మంచిపనులు చేయించండని, విరాళాలిస్తూనే వుంటారు సంస్థలకి — కాని అదంతా వాటికి పూర్తిగా

లేదు. చాలా భాగం మధ్యతరగతుల మధ్యనే మహంకాళి అయిపోతుంది.

అనం: అసలు మన ప్రజలలో వున్న తిరకాసే అది. ఐకమత్యం లేదు.

గుర్నా: ప్రజ, ప్రజ అంటారు. ఎవరయ్యా ప్రజ? మీరు, మీ భార్యలు, సంతానం, మీ అన్నలు, వారి భార్యలు, వారి సంతానం— నేను—నా భార్య, నా సంతానం. ఇడుగో ఈ ప్రజామోజు ప్రతీకాలముస్తున్నంతవరకూ ప్రజ ఎవరికివారు తమనిమిత్తపోయించుకుని ప్రతివాడు సమాజం పైన విరుచుకు పడడమే. ప్రజకి కాదు శిక్షం వుండాల్సింది మనకి. మనకవండి.

అనం: ఏదో అన్నాను. మిమ్మల్ని విడిచేస్తానండి. ఇంతకీ మామగారేమైనట్లు?

పద్మ: వస్తారంటాను. తండ్రి అంటాటే కొడుకొకను. ఇద్దరూ షికారుకని పొద్దున్నే వెళ్ళారు. ఇంతవరకూ అయిపూ జాడ లేరు.

అనం: ఇద్దరూ క్లబ్బులో పేకాడుతూ కూర్చో లేదు కద. బాగా పొద్దోవుతోంది కూడా. సందిట్లో ప్రజ—వారినికనుక్కునేటందుకు ఎవరైనా వున్నారా?

గుర్నా: చిత్రంగావుంది—ఎన్నడూ ఇంత ఆలస్యం చెయ్యలేదు. నరాలుని పంపించాను. వాడూ రాలేదు. (అటు ఇటు చూస్తాడు)

రంగా: వారి దర్శనం కోసమే నేను కాసుకున్నాను.

కమల: అడుగో వస్తున్నాడు.

పద్మ: ఏరీ, ఎరీ— శంకరయ్యా మామగారికి ఫలహారం అదీ తీసుకురా.

కమల: అడుగో, నరాలు

(నరాలు పరుగెత్తుకుంటూ వస్తాడు)

నరాలు: మరండీ— అయ్యగారండీ—

గుర్నా: అయ్యగారేరా?

నరాలు: మరండి ఇక్కడ చెప్పడంసిగ్గేస్తావుందండి

అనం: ఒరే—విదానంగా చెప్పు ఏమిట్రా?

నరాలు: చెప్పకూడదండి.

గుర్నా: ఛ. నోర్మూయ్. చెప్పకూడదేమిట్రా పిరి, చూశావా. ఎక్కడున్నారు?

నరాలు: ఈడెవరూ లేకుంటె చెప్తాను.

రంగా: పోనీ నేటట్లా సందిట్లో కెడతాను. వారొచ్చింతర్వాత దర్శనం చేసుకుంటా. (వెడతాడు)

నరాలు: అదోరు—కమలమ్మగారూ ఆరావుండగా చెప్పడానికి...

గుర్నా: గూబ పగలేస్తాను వెర్రివాగుడు వాగావంటె. అంతటి రహస్యం ఏమొచ్చిందిరా.

పద్మ: చెప్పు నాయనా—ఫరవాలేదు— గూబ పగిలే, బాండేజీవేయించుకుందువు కాని..

నరాలు: అయ్యగారికి, కబురంపిందట వోరాత్రి నేళ—మారమ్మ— పాలమనిషి మారమ్మ— పొద్దుటె లేచి దానింటి కెళ్ళారంట. అక్కడే వున్నారట.

అనం: ఏమిటేమిటీ— పాల మారమ్మంటే వెనక మనింట్లో పని చేసేది.

నరాలు: ఇప్పుడు పెద్దతనం వచ్చిందిగా—మానేసింది లెండి.

కమల: దానింటికెందుకెళ్ళినట్లు— అందులో ఇవాళ...

పద్మ: ఇవాళేమిటి? అసలొకప్పుడు మాత్రం వెళ్ళడం ఎందుకేమిటి. ఎంతకాలం నుంచి సాగుతోంది? మావారు సూచాయగా అన్నారు. ఏమోననుకున్నాను.

గుర్నా: మీరు తొందరపడకండి అదికబురంపితే వెళ్ళారు. కష్టంలో వున్నవారిని ఆదుకోడం వారి స్వభావం. నేవెళ్ళి విషయం తెలుసుకొస్తాగా.

అనం: మామగార్ని మళ్ళీ పెళ్ళి చేసుకోమని చాలామంది నిర్బంధపెట్టారు. ఎవ్వరిమాటా వినలేదు. మహా పట్టుదల మనిషి.

పద్మ: పాల మారమ్మ స్నేహమా—బాగుంది. అందులో ఈరోజున దానింట్లో మకాం మరీ బాగుంది.

కమల: ఎన్నడూలేందీ—నాన్న ఇల్లా తయారయ్యాడేమిటి? ఎవరేనా వింటే అవ్వ! సిగ్గుచేటు. పనిమనిషి మారెమ్మింట్లో. షష్టిపూర్తి నాడు—హవ్వ!

గుర్నా: మారమ్మనల్లా తీసెయ్యకండి మరి. పిడకలమీద, పాలమీద, వడ్డీవ్యాపారంమీద, బోలెడు గడించింది. దాని కులం, వృత్తి, ఏదైనా, మనిషి మహోత్తమురాలు—

పద్మ: చాల్లేవయ్యా గుర్నాథం—

గుర్నా: ఉత్తమురాలంటూంటారుఅయ్యగారు. వెళ్ళొస్తా నుండండి (వెడతాడు)

నరాలు: బాగా పొద్దుటాలే వెళ్ళారంటండి.

కమల: అలా అప్పుడప్పుడు వెడుతుంటారా ఏమిట్రా?

నరాలు: నేనెరగనండి.

పద్మ: ఆ మారమ్మ ఇక్కడి కొస్తుంటుందా?

నరాలు: మనింట్లో పని మానేసి చాలా రోజులైందండి— పెద్దదైంది. దానికి దగ్గు ఆయాసం.

అనం: వృద్ధురాలా—మరి మామగారు ఎందుకురా వెళ్ళడం? సమ వయస్కులు. ఏవో వుంటాయి పాత గొడవలు.

కమల: పోనీ మీరు వెళ్ళకూడదుటండీ— మా వారొచ్చింటే, వెంటనే వెళ్ళి విషయం ఏమిటో తేల్చి వేద్దురు.

అనం: నేను వెళ్ళి చేసేదేముంది — ఒకరు మాత్రం వెళ్ళి చేసేదేముంది?

కమల: ఏమో ఎవరు చెప్పగలరు, ఆమెనల్లావికి వ్రాసెయ్యడు కదా.

పద్మ: ఏమిటి? విల్లు వ్రాయించుకుంటుందనా నీఆలోచన. వెళ్ళొద్దూ?. కొడుకులుండగా...

అనం: వారి స్వార్జితం వారిష్టమొచ్చినట్లు వ్రాసుకోవచ్చు.

కమల: ఎందుకైనా మంచిది, కాస్త మీరు వెళ్ళి రాకూడదూ—

అనం: నీకాభయంఅక్కర్లేదు. లాయర్ని, సాక్షులు సంతకాలు బోలెడు కావాలి. క్షణంలో మీ అన్నగారు కేశవులు రానే వస్తాడు. విల్లు గనక వుంటే దాన్ని భస్మీపటలం చేసి మరో కొత్త విల్లు సృష్టించడమే మాటలో రానే వచ్చాడు. నెయ్యేళ్ళాయుష్షు. కేశవులు బావగారూ! ఇప్పుడే మీమాట అనుకుంటున్నాం.

(కేశవులు ఆయాస పడుతూ వచ్చి కుర్చీలో జార్లబడతాడు. వయస్సు ముప్పైఆరు. ఎత్తుగా పొడుగ్గా వుంటాడు. పంచికట్టు లాల్చీ, కండువా కాస్తంత హెచ్చు స్థాయిని మాట్లాడేఅలవాటు)

కమల: ఆ పెద్దకుర్చీలో కూర్చోకు— ఇల్లా కూర్చో అన్నయ్యా! అది నాన్నకోసం.

కేశవులు: నాన్న కోసం—అన్నీ నాన్న కోసమే. విన్నావా—షష్టిపూర్తి రోజున మారమ్మ ఇంట్లో బిచాణా వేశాడట. బుద్ధుండాలి.

పద్మ: పోనీ మీరు వెళ్ళిపిల్చుకు రాలేక పోయ్యారా.

కేశవులు: నాకేనా బుద్ధి వుండొద్దూ. ఆ వెంట దాన్నింటికి వెళ్ళేందుకు—

కమల: నువ్వేరుగుదువా —

★

(సశేషం)



జి.వి. సత్యనారాయణరావు

# షష్టిపూర్తి

ఏకాంకిక

బుచ్చిబాబు

(గతసంచిక తరువాయి)

★

కేశవులు: వాళ్ళు వీళ్ళు ఏవో అనుకుంటుంటారు. కాని నాకేమీ తెలీదు. భార్యతో పోయిం తర్వాత, ఒంటిగావున్న మొగాడిపైన ఏవో అభాండాలు వేస్తూనేవుంటారు. యథార్థం ఒకటే; వర్ణింపరానిదేమో. చూడూ, ఈ సందేశాల కట్టలు పోస్టువాడిచ్చాడు.

పద్మ: కొన్ని విన్నాం. చదవండి.

కమల: అవి తరువాత చదవ్వొచ్చు. మూడుపెళ్ళి వాళ్ళని తీసుకు రాకూడదూ. వెళ్ళిన గుర్నాథం ఇంకా రాలేదేం?

కేశ: నేను వెళ్ళనూ—ఛీ ఛీ — గుర్నాథం వెళ్ళాడుగా! — వరాలూ, నువ్వు వెళ్ళి చూసిరా.

(వరాలు వెడతాడు)

వినండి చదువుతా. "మీ కృషివల్ల వ్యాపార రంగానికి ఒక ప్రముఖ స్థానం ఏర్పడింది. మిమ్మల్ని, పారిశ్రామిక రంగంలో వ్యక్తులే మేధావులుగా పరిగణించబడుతున్నారు. మీకు ఋణపడి వున్నాం. [illegible]." ఈ పొగడ్తలకి అసలు సత్యానికి ఎంతదూరం వుందో తెలుస్తుంది. షష్టిపూర్తివాడు, ప్రభువు పాలదావిట్లో సరపాలడుతున్నారు — అని పత్రికలకి ఒక వార్త అందజేస్తే తెలిసిపోతుంది.

ఆనంద: ఇక్కడే వున్నాడు ఒక విరోధి — ఏం వనా? ఏమండోయ్ — విమర్శకుణ్ణి.

(రంగారావొస్తాడు)

రంగా: వెళ్ళారా. (కుర్చీలో కేశవుల్ని చూసి) తమరేనండి—తమ దర్శనం కోసం వేచివున్నాను. మీరింకా రాలేదని, ....

ఆనంద: వీరు, — మా బావగారు. అనగా సదాశివుడి గారి కుమారులు. వీరూ వ్యాపారస్తులే. తండ్రిని మించిన ఆసామీ—మరో సారి కెళ్ళకిగాని షష్టిపూర్తి జరిగే అవకాశం లేదు. ఇదేం బాగలేదు. ఇంక నీడు ఎందుకూ వుపయోగపడడు—ఎవడికీ పోటీరాడు. మూల వద్ద పచ్చి దద్దమ్మ. అని నిర్ణయించుకున్న తర్వాతే, సంఘం సన్మానానికి ఒడిగడుతుంది. ఆ పరిస్థితి అరవయ్యేళ్ళకి గాని ఏర్పడదు. అయినా ఏకొద్దిమంది అదృష్టవంతులకో. మనవారి ఆయుర్దాయాలు తక్కువ. నలభై దాటకుండానే నూటికి అరవై మంది అడామత్తు. అందుచేత, ఈ షష్టిపూర్తులు, నలభయ్యో ఏట జరగాలంటాను.

రంగా: బాగుందండి. మీద్వారా, మీతండ్రి గారి గురించి మరికొన్ని వివరాలు సేకరించే అవకాశం కలిగింది. వారు విజయం సాధించిన మొదటి వ్యాపారం ఏదండీ?

ఆనం: నే చెప్తా వట్టండి. సంతానాన్నికనడం. వివరిస్తాను. ఒక్కొక్క మగపిల్లవానికి, పదిలేదా పదివేలు కట్నం లాగాడు—అందులో సగం వెచ్చించి ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేశాడు. ఆ సగం కూడా చెల్లించవలసిన సమయంలో ఖర్చు అయిందనుకోండి. ఇదివ్యాపారం కాదంటారా?

రంగా: ఓవిధంగా నిజమేననుకోండి. కాని పత్రికలో వ్రాయతగ్గవి కాదుగా.

కేశ: బావగారి వేళాకోళం లెండి. మా నాయన గారు.

కమల: అబ్బ వూరుకోండు — వారితో ఎందుకు ఇవన్నీ—అయ్యో ఫలహారం పుచ్చుకుంటారా వదినా— కాస్తంత చెయ్యి వేసుగోవూ.

(పద్మ వెడుతుంది)

కేశ: మరో సందేశం చదువుతాను. "మీకు వాటిల్లిన ఆపత్తుకు నా సానుభూతి స్వీకరించండి. మీ వూరి విద్యాలయాన్ని వరదమ్మ పట్టిన పెట్టుకుందని విని విచారించాను. కాని ప్రకృతి విజృంభణని మానవమాత్రుడు ఎదుర్కోలేడు గదా. మళ్ళీ విరాళాలు పోగుచేసి మరో విద్యాభవనం పునాదులు వేస్తారని ఆశిస్తున్నాను......"

ఇదేమిటి చెప్మా!

ఆనంద: సానుభూతి స్వీకరించేపరిస్థితి ఏర్పడిందిగా.

కమల: టిఫిన్ తీసుకోండి.

రంగా: అల్లానే. ఏం జరిగిందో చెప్పనాండి. ఆమధ్య వరదలకి కొన్ని భవనాలు కూలినట్టు వార్తలు పత్రికల్లో వచ్చాయి. స్కూలు కమిటీవారు, విరాళాల కోసం కరపత్రాలు పంపివుంటారు ప్రముఖులకు. దానికి వారి సమాధానం అయివుంటుంది.—

ఆనం: అంతేనండి. ఈరోజుల్లో జరుగుతున్నదే అది. నలుగురు పోగవడం—వో పెద్దగంధ గోళానికి పూనుకోడం — ఆనలుగురిలో ఒకడు ప్రెసిడెంటు— మరోడు వైస్ ప్రెసిడెంట్—మరోడు సెక్రటరీ—నాలుగో వాడు కోశాధికారి. వారి ఆశయాలన్నీ కాగితాల మీద అందంగా అచ్చొత్తించడం. దేశంలో వున్న పెద్దలందరికీ పంపించడం. ఇదేదో అద్భుతమైన చర్య కాబోలునని. ఆ పెద్దలందరూ సందేశాలు పంపడం — లేకపోతే బాగుండదుగా మరి! — రోజుకిట్లాంటివి దేశం నాలుగు మూలల నుంచీ వో డజను వొస్తాయి. వారందరికీ ప్రత్యేకంగా వ్రాస్తూ కూర్చుంటే బ్రహ్మదేవుడి దగ్గర నుండి ఆయుష్షు ఎదురు పుచ్చుకోవాలి గనక—కొన్ని స్టాండర్డ్ ఫారమ్స్ వారూ తయారు చేసుకుని, కరపత్రం రావడం తరువాయిగా, పోస్టులో తోసెయ్యమని వారి సెక్రటరీకి చెప్తారు. ఆ సెక్రటరీ చిరునామాలు వ్రాసి పంపడం, ఒక్కొక్కసారి తబ్బిబ్బై, ఒకరికి వెళ్ళవల్సిన సందేశం మరొకరికెడుతుంది. ఇది అట్లాంటిది.

రంగా: అవునండి. పై ప్రాంతాల వారి మాట అట్లా వుంచండి. ప్రత్యక్షంగా సన్మానసభకి అధ్యక్షం వహించిన ప్రముఖుడే. ఓసారి రంగయ్యగారి కవిత్వాన్ని మెచ్చుకోడం ఆరంభించుకున్నాడు. తాను రంగయ్య కాదు, రమణయ్యని, — తానెప్పుడూ కవిత్వం జోలికి పోలేదని, కేవలం — పచ్చి గద్య రచయితనని, నాలుగైదు సార్లు సంజ్ఞల ద్వారా నివేదించాడట. అధ్యక్షులు పొరపాటు గ్రహించి—ఈనాటి కవిత్వానికీ, గద్యకి తేడా

లేదని, వారు చెప్పినవన్నీ, రమణయ్య గారికి అన్వయిస్తాయని చమత్కారంగా సవరించుకొన్నారుట—మా ఎడిటర్ గారు చెప్పారు.

( శంకరయ్య వగరుస్తూ వస్తాడు )

శంక: అయ్య, అయ్య — విన్నారా,? విన్నారా?

ఆనం: ఏమిటి నాయనా. — చెప్పు.

శంక: అయ్యగారు, మారమ్మింట్లో మైకం వచ్చి పడిపోయారట.

( కేశవులు, పద్మ, కమల — ఒక్కసారిగా 'ఆ' అని దిక్కుమొహం వేస్తారు)

కమల: అదేమిటి — పడిపోవడమేమిటి? ఇదేం వార్త! పదండి—

కేశవులు: మైకం రావడమేమిటి? పద ..... గుర్నాథం ఏడీ?

ఆనం: డాక్టర్ని..... తేవటానికో.

పద్మ: ఎంతటి ఆపదొచ్చిపడింది! అయ్యొయ్య, అయ్యొయ్య....

( రంగారావు బైటికి వెడతాడు )

శంక: డాక్టర్ వెళ్ళాడుట. ఇంజెక్షన్ ఇచ్చాడుట. సర్దుకుందిట. ఇప్పుడు బాగానే వున్నారుట.... ఆ లక్ష్మయ్య చెప్పాడు బజార్లో.

కేశ: అమ్మయ్య బ్రతికించావు. ఆవిషయం ముందు చెప్పొద్దు శంకరయ్యా.

శంక: నాకూ మతిపోయి మైకం కమ్మినట్లయిందండి—ఆమాట వినగానే.

ఆనం: బావగారూ — లేవండి. వెళ్లి తీసుకొద్దాం. మావగారి ఆరోగ్యం బాగానే వుందిగా.

కమ: ఏమో వయస్సొచ్చాక, — ఏ ఒడుదుడుకేనా రావచ్చు. బ్లడ్ప్రెషర్ వుందేమో నాన్నకి.

కేశ: ఇదివరకు లేకపోయినా, ఇప్పుడొస్తుంది. ఆ మారమ్మ ఏం చేసిందో.

పద్మ: మందో మాకో పెట్టలేదు కదా!

కేశ: పెట్టి.?

కమల: మైకంలో వుండగా, విల్లు వ్రాయించుకుంటుందేమో!

కేశ: ఏమిటేమిటి -అంత పనిచేస్తే మారమ్మకి పుట్టగతులుంటాయా ఈ ఊళ్లో ?

ఆనం: ఈ వూళ్లో వుంటుందా ఏమిటి. వూటే వెడుతుంది.

కమల: చాల్లెద్దురూ. ఇప్పుడివేం మాటలు. తిమ్మాలవన్నాయి మేళం, అవధాన్లు పండిట్లు అన్నీ సిద్ధంచేసుకు కూర్చున్నారు, లక్షణం వెళ్లి నాన్నని తీసుకు రండి. ఇంకొప్పుడు బాబూ— వెళ్లండి — బోలెడు పూజలు, మంత్రాలు వున్నాయిట.

( ఒకరి మొహాలు ఒకళ్లు చూసుకుంటూ వుండగా గుర్నాథం ప్రవేశిస్తాడు)

గుర్నాథం: అమ్మయ్య— ఒక రహస్యం బైట పడింది—ఒక సమస్య పరిష్కారమైంది.

ఆనందం: రండి, రండి—వచ్చారూ—మావ గారేరీ—?

గుర్నా: ఏం చెప్పమంటారు. మామగారు మనలో లేరు.

కమల: అయ్యొ. అయ్యొ నాన్నా ఏమయ్యిందండి?

గుర్నా: మరేం ప్రమాదం లేదమ్మా—అంటే మన గొడవ పట్టించుకునే స్థితిలో లేరు. మారమ్మ వేసిన చిక్కులు విప్పుతూ జగత్తులో సుమేకమైపోయి....

పద్మ: అదేమిటండి. సరిగ్గా—విషయం ఏమిటో చెప్పండి.

గుర్నా: చెప్తా. ఏడీ ఆ ప్రజానాయక త్రిశూలం వున్నాడా—లేడు కదా— అమ్మయ్య. ఇది పరాయివాడి ముందు చెప్పవల్సింది కాదు.

కమల: చెప్పండిసా ఏమిటి.

గుర్నా: మీ నాయనగారి చర్యలు వ్రాసేటందుకు: చిత్రగుప్తుడు షార్ట్హాండ్ నేర్చుకోవాలి తల్లీ! దగ్గరగా రండి. ( అంతా దగ్గరగా వచ్చి కూర్చుంటారు) తలవు దగ్గరగా పెట్టండి. సదాశివుడుగారు, మారమ్మకి పదివేలు స్వైగా బాకీ వున్నారట.

కేశవ:— ఏమిటి ఆ పనిచేసే మారమ్మకా — దానికంత డబ్బెక్కడిది?

గుర్నా: అది పాలు, పిడకలు, చిల్లర వడ్డీలకివ్వడం మొదలైన సందుగొందు చిల్లర వ్యాపారాలు చేసి కూడబెట్టిన మూట— అయ్యగారు దివాళాతీసే పరిస్థితి వచ్చినప్పుడు — అయ్యగారికిచ్చి, ఆదుకుందిట. ఆయన నిలబడ్డానికి కారణం,ఆ మారమ్మ డబ్బు.

ఆనం: చచ్చాం. ఇప్పుడు ఆవిడను తీసుకొచ్చి పీటలమీద కూర్చుంటారా ఏం ఉభయులూను. చెప్పండి ఇంటరెస్టింగుగా వుంది.

గుర్నా: కమలమ్మగారి వివాహానికి కట్నంలో కొన్ని లోటొస్తే పూడ్చిందట మారమ్మ.

కమల: నా పెళ్లికా—నాన్న ఎప్పుడూ చెప్పలేదే! ఆ ముష్టిముండ డబ్బుతోనా నా పెళ్లి.

గుర్నా: ఆవిడని ఆడిపొయ్యకండి. మీ ఇల్లు [illegible] తూండడానికి కారణం అది.

కేశ: నోటురాస్తే అప్పిచ్చేవాళ్లు లేరంటారా ఈ ప్రాంతంలో—అదీకాకపోతే దాని వెనక మరొకడుంటాడు. ఇంతకీ దానికంత దయదేనికో.

గుర్నా: మీ అమ్మగారంటే పంచప్రాణాలూను, మారమ్మకి. డబ్బు అవసరం వచ్చినప్పుడల్లా మీ అమ్మగారే స్వయంగా మారమ్మ దగ్గరికి వెళ్లి, అప్పుడు గట్టెక్కించే వారుట.

కమల: మా అమ్మ — మేము నమ్మలేం.



అభినవ వంశీమోహనుడు. —కె. సి. అంకిరెడ్డి

అనం: ఇంతవరకూ — నాకేమీ తప్పుగా అక్షేపణీయంగా కనపడ్డం లేదు.

గుర్నా: షష్టిపూర్తి జరుగుతోందని విందిట. దానికి దగ్గ ఆయాసం ఎక్కువై, బాకీ విషయం కనుక్కుందామని రాత్రి కబురంపిందట. అయ్యగారు వెళ్లారు. పోట్లాటపెట్టిందట. వడ్డీలు అవీ కడితే, దాదాపు పదిహేనువేల దాకా తేలిందట. అది విని అయ్యగారికి గుండెదడొచ్చి నిమ్మసిల్లారట.

పద్మ: నిమ్మసిల్లడం దేనికి. దానిడబ్బు దాని మొహాన పారేస్తారు. ఈ సాయంత్రం, సన్మానంలో, డబ్బుకూడా ముట్టచెబుతున్నారటగా.

అనం: మళ్లా మొదటి కొస్తారేమిటి మీరు. అదంతా ప్రజాక్షేమానికిచ్చి వేస్తానని సంకల్పించుకుంటేనూ!

పద్మ: ఆ—ఈ అప్పు తీరగా, మిగిలిందే ఇచ్చుకుంటారు.

కమల: మనందరం లేమూ—మిగిలేదాకా ఎక్కడ. నా దుద్దుల మీద ఆ నాలుగొంటలూ...

గుర్నా: ఉండవమ్మా అవన్నీ ఇప్పుడేనా! కాసేపటికి తేరుకున్నారట. అర్జంటుగా అమ్మాయికి లెక్కపంపాలి. ఏమన్నా సర్దమందిట మారమ్మ.

పద్మ: అమ్మాయెవరు?

అనం: ఇందులో సెక్స్ అపీల్ ఒకటా! వెరీ ఇంటరెస్టింగ్!

గుర్నా: మారమ్మదూరపు చుట్టం—రెండుమూడేళ్లక్రితం మణెమ్మ అని ఓ అమ్మాయిని— తనకి సంతానము లేరుగా— చేరదీసి, అయ్యగారి ప్రోద్బలంమీద,—చదువు చెప్పిస్తోంది. మణి, తెలివైంది. చక్కని చుక్క. చందన బొమ్మలా వుంటుంది. పెద్ద చదువు పట్నంలో సాగిస్తోంది.

అనం: ఆ అమ్మాయిని, మామగారికిచ్చి రెండో వివాహం చేస్తే వటుందా ఏం కర్మ?

కేశ: బావగారూ—మీ పరిహాసం బొత్తిగా బాగలేదు. మా నాన్న అట్లాంటి వాడు కాదు. చాలా నిజాయితీ గల మనిషి.

కమల: బాగా అన్నావు. ఎంతతోస్తే అంత అనెయ్యడమే.

పద్మ: ఇప్పుడాయనమాత్రం ఏమన్నాడనీ పీరుపరుస. ఈ ప్రతిష్టకి, మీరందరూ, వాళ్ల కట్టేసుకొని పడుండటం మంచిది.

కమల: చాల్లెద్దు, చెప్పొచ్చావ్. ఏంచేశాడనీ మా నాన్న. మీ మామయ్యలా వంటావిడతో వూరేగటం లేదు. మీ బాబయ్యలా లంచాలుచ్చుకొని మేడలు కట్టలేదు. మీ అన్నయ్యలా తాగుడు, జూదం లేదు.

పద్మ: ఛీ, ఛీ— అట్లాండి మాటలంటే వూరుకొనేది లేదు..... నేను ఈక్షణమే వెళ్లిపోతా ఏమండోయ్, చాలు మనకి జరిగిన మర్యాద. నేనింక ఒక్క క్షణం వుండను.

(లోపలికి వెడుతుంది)

అనం: సన్నాయి వాయిద్యం ప్రారంభించమంటాను.

కమల: చాల్లే బావా. మీరు మీరు సమయానికి యాకమవుతారు. ఇక్కడేదో లంపటం వుంది. అందినంత లాక్కుపోదామనేగా ఇక్కడికి రాక! అది లేదని తేలగానే, బుసబుసలు...

కేశ: ఆమాట కొస్తే, నాకు మాత్రం ఆవూహ లేదు.

కమల: నువ్వా, మీ ఆవిడా. నెలలు తరువున ఇక్కడ హాయిగా మకాం వేసి, నాన్నని ఉబ్బేసి, కావల్సినవన్నీ గుంజు కెళ్ళడం లేకపోలేదా. మావారు అంటూనే వున్నారు— వెళ్లొద్దే. వెళ్లొద్దే— అని. ఆయన మాట పెడ చెవిని పెట్టి వచ్చినందుకు తగిన శాస్తి జరిగింది.

(కోపంతో వెడుతుంది)

కేశ: గుర్నాధంగారు,—మంచి వుదంతమే తెచ్చారు. బాగుంది పురాణ కాలక్షేపం

గుర్నా: నన్ను పూర్తిగా చెప్ప నిస్తేరా ఏమన్నా— మధ్యలో అందుకున్నారాయే.

అనం: నాకు ఆకలిగా వుంది గుర్నాధంగారు. కాస్త టిఫిన్, కాఫీ ఏర్పాటు చేయించండి.

గుర్నా: ఓ అదెంతపని— శంకరయ్యా, రావీ, సామాను.

అన: కాఫీ వాసన తగలగానే ఆడంగులు కూడా వచ్చేస్తారు. ఏదీ చెప్పండి. ఇంకా వుందా ఏమిటి?

గుర్నా: రసవత్తర ఘట్టం ఇంకా చెప్పందే— ఆమణెమ్మ, మన రాజా— పట్నంలో ఒకే కాలేజీలో చదువుకుంటున్నారు. ఆమె ఎవరో ఈయనకి తెలియదు. ఈయ నెవరో ఆమెకి తెలియదు. స్నేహం కుదిరిందట. ఇద్దరూ హాయిగా, నిక్రగ్గంగా పరీక్ష పాసయ్యారట. నాయనగారి షష్టిపూర్తికని, బయలుదేరాడట మనరాజా. తనదీ ఆ ఊరే నని ఆమె కూడా బైలుదేరిందట. ఇద్దరూ రైలు దిగారట. మా ఇల్లు చూసి వెళ్ళకూడదా అని ఆహ్వానించిందట. సాయంత్రం షష్టిపూర్తి సన్మాన సభకి తను వచ్చేటట్లయితే, అల్లాగే వస్తాను అన్నాడట. సరేనం దిట. సరే పదమన్నాడట. తిన్నగా బండెక్కి మారమ్మ ఇంట్లోఅడుగుపెట్టగానే, నాయన గార్ని చూడ్డం జరిగింది. తండ్రీకొడుకూ ఉభయులూ, ఒకరి మొహాలు ఒకరు చూసు కున్నారట. నాయనగారు మళ్లా మైకం వచ్చి మంచంమీద వాలిపోయ్యారట. మణి, రాజా వెళ్లి డాక్టర్ని తీసుకొచ్చారట.

కేశవులు: ఏమిటీ. మనరాజాగాడు, ఆ మణీ స్నేహం మరిగాడా! పట్నంలో— పాలమనిషి కూతురు మణి.

గుర్నా: మళ్లా అదే పొరబాటు పాటంటున్నారు. పాలమనిషి కూతురని అతనికి తెలియదు. తెలిసిన తక్షణమే— రంగు ఫిరాయించాడు.

కేశవు: రండి, రండి— కమలా— అంత తీరని పెద్దరాత్రిగాళూ— రండి—మంచి తమాషా ఘట్టం.

కమల: నేను వింటూనే వున్నాను.

పద్మ: నేను మాత్రం వినడం లేదనా నీ వూహ.

అనం: రహస్యం ఛేదించడంలో స్త్రీని మించ తరంబే అన్నాడు. ఇంక కానియ్యండి.

గుర్నా: డాక్టరొచ్చి, అయ్యగారికి చికిత్స జరుపుతున్నాడట. ఆ సమయంలో లోపలగదిలో, రాజా, మణి తగవులాడుకొని మాటా మాటా అనుకున్నారట. మరి మారమ్మ ఏం మందలించిందో తెలియదు.—

ఆ సమయంలో నేనక్కడ సిద్ధమయ్యాను. అప్పుడేం జరిగిందని మీ వూహ!

(వరాలు తొందరగా వస్తాడు)

వరాలు: గుర్నాధంగారూ, గుర్నాధంగారూ— మిమ్మల్ని —అవధాని గార్ని తీసుకుని తొందరగా రమ్మన్నారండి.

కేశ: ఎవరురమ్మన్నారూ! ఎక్కడికి రమ్మన్నారు?

వరాలు: మనయ్యగారేనండి. మారమ్మ ఇంటి కాడికి, ఉన్న పళంగా ఆయన్ని తీసుకురమ్మన్నా రండి.

గుర్నా: మళ్ళీ ఏం కొంప మునిగిందో—చచ్చాం— భగవంతుడా వెళ్లొస్తా—ఏడీ అవధాన్లు— అవధాన్లూ (వెడతాడు)

అనం: ఇదంతా చూస్తే ఈ షష్టిపూర్తి మారమ్మయింట్లో జరిగేట్టుగా వుందే! మనంకూడా అక్కడికి పోదామా ఏమిటి.

కేశ: ఛీ, ఛీ, ఆపీనుగింటికి నేను రాను.

అనం: ఇప్పుడు ఏం అపచారం జరిగిందనీ—

కేశ: సిగ్గు బిడియం ఉండక్కర్లేదూ!

అనం: దేనికో నాకింతవరకూ బోధ పడటం లేదు.

కమ: అయినా ఈ రాజాగాడికి, ఇదేం బుద్ధులు.

అనం: బహుశః నాన్న బుద్ధులే.

కమ: మానాన్నని అనకయ్యా. ఆయనకిట్లాంటివి ఎప్పుడూ లేవు.

పద్మ: మళ్ళా పాతం మొదలు. ఈ తండ్రి స్తోత్రం వినలేక చెవులు బద్దలవుతున్నాయి. మన పూర్వులు వూరికే అనలా, చేసేవన్నీ మహా స్నానాలు—

కేశ: వాక్యం పూర్తి చెయ్యకు భార్యా రత్నమా! కొందరురహస్యంగానిడుస్తారు—పట్టుబడరు— కొందరు దురదృష్టవంతులు దొరికిపోతారు. అంతే తేడా! ఒకర్ని ఒకరు దిద్దుకోనక్కర్లా. వాడికేం తెలుసు. కుర్రాడు. పచ్చగా వుంది పిల్ల. ప్రేమించాడు. అందులో తప్పేముంది?

అనం: సదాశివుడిగారి కుటుంబీకులు ఏ క్షణాన ఏకమవుతారో, ఏక్షణాన బద్ధ శత్రువులవుతారో బ్రహ్మదేవుడు కూడా చెప్పలేడు. ఒప్పుగున్నాం మహానుభావా— మీనాన్న చాలా యోగ్యుడు. పాలమనిషి యోగ్యంన్నర ఉత్తమురాలు— మీ ముద్దుల తమ్ముడు ప్రేమైక మూర్తి, నువ్వు కేవలం మూర్తీభవించిన ప్రతిభా శాలివి— పావనుడవు— భర్తా గ్రేసరుడవు నీభార్య పద్మావతీ దేవి కేవలం......

(శంకరయ్య వస్తాడు)

శంకరయ్య: బాబూ హనుమయ్యగారొచ్చారు. వారే సాయంత్రం మీటింగు జరిపిస్తారంట. టిఫిను గట్రా లేస్తే బాగా కబుర్లు చెప్పండి, రండి బాబూ రండి—వారే ఆనందంగారు—. సదాశివుడుగారి అల్లుడు.......

(హనుమయ్య ప్రవేశిస్తాడు)

(హనుమయ్య వయస్సు నలభై లోపు. నలుపు, కొంచెం లావు, కళయైన మొహం, చిన్న పిలక. ఎగదువ్విన క్రాఫ్. పంచి, కోటు. విషయం కప్పి తంగా చెప్పే స్వభావం)

హనుమయ్య: అందరికీ నమస్కారం. మిమ్మల్ని అందర్నీ ఒక విధంగా ఎరగను—మరో విధంగా ఎరుగుదును. సదాశివుడిగారి ద్వారా మీరంత పరిచితులే—ముఖ్యులే.

ఆనం: మిమ్మల్ని గురించి చాలా విన్నాం. ఎక్కువగా శ్రమపడుతున్నారుట.

హను: మనల్ని గురించి ఏది చెప్పుకోవడం లేదో అదే మన ఖ్యాతి అనిపిస్తుంది. సదాశివుడు గార్ని గురించి ప్రజానీకానికి కొన్ని విషయాలే తెలుసు. అతెలుసుకున్న వాటినే వారింతగా కొనియాడుతున్నప్పుడు వారి సంగతి పూరాగా తెలిస్తే ఇంకెంత ఆరాధిస్తారో అనిపిస్తుంది.

కేశ: మానవ మాత్రులందరికీ వుండే లోటు పాట్లే మానాన్నలో వుండొచ్చు. దాంభం, దాదస్త్రం, మొండి పట్టుదల. అహంభావం—

హను: మనలో లోపాలంటూ లేక పోతే మనకసలు స్నేహితులే వుండరు. అదల్లా వుంచండి. మీరు చెప్పినవి కొన్ని వారిలో లేవు. మరికొన్ని వార్ధక్యంలో అందరికీ వుండేవి.

ఆనం: మా మామగారిలో నాకేలోటూ కనబడ లేదు— అదే ఒక లోటైతే చెప్పలేనుమ్మండీ. కాస్త పాతకాలం మనిషి.

హను: ఖండిస్తున్నందుకు క్షమించాలి. వారు పాతకాలం మనిషికారు. ఆధునికుడు. అదే ఆశ్చర్యం.

కేశ: అంటే?

హను: ఇప్పుడు వారి దగ్గరినుండే వస్తున్నాను.

కమ: ఏం జరిగిందండి—ఇంటికి రాడేం మానాన్న.


హను: ఒకపట్టు పట్టుకూర్చున్నారాయన — మీ రాజా, మారెమ్మ కూతురు మణిని ప్రేమించాడట. కాని మారెమ్మ కూతురు అని తెలవగానే ఆస్నేహం తెంచేసుకున్నాడు. అది సదాశివుడుగారికి నచ్చలేదు.

కమల: స్నేహాలకేం? చదువుకునే కుర్రకారు అనేకం వ్యామోహాలకి గురవుతారు. అవన్నీ జరిగి తీరాలనేం లేదు.

హను: సదాశివుడుగారు ఆ మణిని వివాహం చేసుకోవాలి అని పట్టు పట్టారు. అబ్బాయి నేను చేసుకోను అంటున్నాడు. అదే పేచీ.

కేశ: అవునండీ—పనిమనిషి కూతుర్ని ఎల్లా చేసుకుంటాడండీ.

హను: ఆమె చదువుకుంటున్నది. తెలివైంది.



శీలం గలది. తాను ప్రేమించింది. కేవలం వృత్తినిబట్టి తోసెయ్యడానికి వీల్లేదని వీరి వాదం. దొంగిలించిన సొమ్ముతో చదివించ లేదుగా అంటుంది మారెమ్మ — దొంగ వ్యాపారంలో లాభాలు లాగి, ఆ డబ్బుతో అందలం ఎక్కలేదుగా అంటుంది. అవన్నీ ఆయనకి నచ్చాయి. ఈ పెండ్లి జరిగితే, తనకి సదాశివుడుగారివ్వవలసిన బాకీ తాలూకు పదిహేను వేలు కట్నంగా భావించమంది. అబ్బాయి అంగీకరించడం లేదు. కట్నం ఇచ్చి తను వరుణ్ణే సంపాదించుకుంటుంది మణి. ఏం చెయ్యాలి?

ఆనం: దానప్పు దానికిచ్చివేసి, అబ్బాయితో ఇంటికి రావటం మంచిది.

కమల: అంతే.— వాళ్ళతో సంబంధం ఏమిటి? నలుగురూ నవ్వుతారు.

పద్మ: పెళ్ళి చేసుకుంటే మామగారి అప్పుతీరు తుంది. ఈ సన్మానం డబ్బు మిగులుతుంది.

కేశ: మంచిదానివే. ఈ డబ్బంతా దానాలు చేస్తానంటూ కూర్చున్నాడుగా నాన్న.

హను: మీ అమ్మగారిపేరిట ప్రసూతి గృహం నెలకొల్పుతారట.

కమల: సన్మానం సాగుతుందండి?

హను: సాయంత్రానికి తెలుస్తుంది. ఇప్పటికో పాతికవేలు పోగైంది.

పద్మ: మరి మీ సలహా ఏమిటి?

హను: నేను పైవాణ్ణి. సలహాలిచ్చే అధికారం నాకు లేదు. ఈ తండ్రికొడుకుల వాదం ఎల్లావున్నా ఇవాళ తెగేపనదు. వారెల్లాగైనా అది తేలితేకాని రారు. షష్టిపూర్తికి మేంచేసిన ప్రయత్నం అంతా వ్యర్థమవుతుంది. ఏర్పాట్లన్నీ రద్దు చెయ్యడానికి కొంతఖర్చవుతుంది. సేకరించిన విరాళాలు పంచుకోవచ్చుననుకోండి.

కేశ: ఆ డబ్బంతా ఏమవుతుంది.

హను: సన్మాన కమిటీవారి ముందు పెట్టించి, తీర్మానం పొందాలి. మీరంతా వెళ్ళి ఏదో నిర్ణయించ గూడదూ.

కమల: ఏం నిర్ణయించాలో తెలియటం లేదు.

ఆనం: ఒక్కొక్క సందర్భంలో ఏది రైటో చెప్పలేం గదా, 'ఓ నేర రైటైనా, కావల్సిన సమయంలో రైటు కాకపోతే, దానికే ప్రయోజనమూ లేదు. నా మట్టుకు నేను రైటనుకుంటాను. అబ్బాడెప్పుడూ పరాయివాడే.

పద్మ: మాకు మట్టుకు ఇక్కడేస్థానం వుంది? ఏదో రమ్మంటే వచ్చాం. ఏమండీ—ఇప్పటికేనే తెల్సిందా—ఇంక వెడదాం.

కమల: అసలు మావారు వెళ్ళొద్దు అంటే విన కుండా వచ్చా. ఇంతగందరగోళం అవుతుందని నాకేం తెలుసు?

కేశ: పదండి వెడదాం. రాజాకి నచ్చచెబుదాం— డబ్బుతో కూడుకున్న వ్యవహారం.

హను: ఇంతకీ బాకీతీరిపోతుంది. గనుక, రాజాని చేసుకోమనా మీరిచ్చదల్చుకున్న సలహా? కట్నం ఇవ్వడానికి వీల్లేదని కూర్చుంది మణి.

కమల: ఇదేం మతిమ్మండీ—చస్తున్నాం. దీనిసలహా దీని నిర్ణయం ఎవడికి కావాలి?

హను: వినండోయ్, చదువుకున్న పిల్లకు వ్యక్తిత్వం వుంటుంది. ఆదర్శం పాటించడం వుంది. ఈవిష యంలో నేటి మొగాళ్ళకంటే, స్త్రీలు చెయ్యి రెట్లు మెరుగు.

పద్మ: అవుతే మీరు చేసిన మాకేం వ్యక్తిత్వం లేదనా? ఆ సీతాకోక చిలుక చెప్పినదాన్ని తలొగ్గి అంగీక రిస్తే వ్యక్తిత్వంగలవాళ్ళమనా—బాగానేవుంది మీ సలహా.

హను: మాతల్లే—అందుకనే, నేను ఏరకం సలహా ఇవ్వనని మొరపెట్టుకున్నది.

(రంగారావు ప్రవేశిస్తాడు)

రంగా: అయ్యా క్షమించాలి. బాగా పొద్దోయింది. ఇంక ఇవాళ షష్టిపూర్తి పూర్వం విలిచిపోయి నట్లే భావించ వచ్చు! మా పత్రికలో ఏం వ్రాయమంటారో చెప్తే......

ఆనం: ఏమీ వ్రాయవద్దు. అదే మీరు మాకు చెయ్యగల మేలు.

రంగా: ఏదో ఒకటి వ్రాయాల్సిన బాధ్యత నాపైన వుంది. సదాశివుడు గారు ఎక్కడెక్కడో మరొక ఇంట్లో వుంటున్నారుట. వారినే వెళ్ళి అడిగొస్తాను. (వెడతాడు)

(గురునాథం వస్తాడు. మొహం కొంటెగా నవ్వుతున్నట్లుంటుంది)

గుర్నా: ఎక్కడికయ్యా—నువ్వు వెడుతున్నది?

రంగా: వారి దగ్గరకు.

గుర్నా: ఇట్నారా. నువ్వు వెళ్ళకూడదు.

కేశ: ఎందుకు వెళ్ళకూడదు?

ఆనం: ఏం జరిగిందోయ్?

కమల: ఏదో విశేషం వుంది. నవ్వుతున్నారు గుర్నాథంగారు.

హను: అక్కడ నుండేనా రావడం?

గుర్నా: ప్రశ్నపరంపరకురిపిస్తున్నారు. నా కున్నది ఒక నాలుక.

కమల: నాన్నేడీ? ఏమన్నాడు?

గుర్నా: ఈ సందిట్లో ఈ ముహూర్తానికే వివా హం జరుగనున్నది. ఏ లగ్నల ముహూర్త మునకు తాము బంధు మిత్ర సమేతంగా విచ్చేసి, వధూవరుల నాశీర్వదించి, మదర్పిత చందనతాంబూలాదుల స్వీకరించి, సన్మానించ

కేయుగోరుచున్నాడ—మంగళం మహత్.....

(ఒక్కసారిగా అందరూ 'పెళ్లా' అని ఆశ్చర్యం ప్రకటిస్తారు." ఇది విన్న రంగారావు మళ్లా ప్రవేశిస్తాడు)

గుర్నా:అవును. (చలికిల బడతాడు)

పద్మ:ఏమిటీ పెళ్లా? హరి హరి.

ఆనం:శివశివ. అనుకున్నంతా జరిగింది.

గుర్నా:శుభం శంకరా మంకెన్నా—అన్న పొమ్మంగా వుంది.

కేశ:ఈ పెళ్లి ఎలా జరుగుతుందో చూస్తాను. (లేచివెళ్లబోతాడు)

కమల:బాగానే వుంది వ్యవహారం—నన్ను వదుల్చుకోడానికే ఈ పెళ్లి!

రంగా:ఏమీ తప్పులేదండి—భార్యతో పీటల మీద కూర్చోవాలి. షష్ఠిపూర్తికి. అయినా, అరవయ్యేయేట జరిగిన పెళ్లిస్నేహం కోసం, నిజమైన అన్యోన్యతకోసం, జరిగేది. ఆ వయస్సులోనే దంపతులు కావాలి. ఇది శుభవార్త.

కేశ:ఏ అభిప్రాయం ఎవడిక్కావాలయ్యా—

రంగా:క్షమించండి. ప్రజల అభిరుచుల్ని, అభిప్రాయాలని ప్రతిబింబింపజేస్తూ, సరిదిద్దటం, మా కర్తవ్యం.

గుర్నా:నువ్వూరుకోవయ్యా—

ఆనం:దంపతులిరువురూ సమవయస్కులు కాబట్టి, చిన్నపిల్లని చేసుకొని పీక కత్తిరించాడన్న గోల వుండదు:

పద్మ:మీరింతకాలమూ చెప్పి చేసొచ్చిన పని ఇదా?

గుర్నా:ఇది నావల్ల జరిగింది కాదు. ఇది అబ్బాయి 'రాజా' యొక్క మంచితనం, బుద్ధికుశలత.

కమల:ఏమిటీ— వాడొప్పుకున్నాడా ఈ పెళ్లికి?

గుర్నా:అవునమ్మా! ఈపెళ్లికి తను కాక మరొకడు పీటలమీద కూర్చుంటాడా?

ఆనం:ఈ పెళ్లేమిటి? రెండు పెళ్లిళ్లా—ఏదో సినిమా కథ క్లైమాక్స్ ముగింపులాగుందే!

గుర్నా:రెండని ఎవడన్నాడు? ఒకే ఒక పెళ్లి. వ్యక్తులిద్దరు. భార్యా భర్త. రాజా, భర్త, మణి భార్య.

కేశ:ఏమిటి రాజా పెళ్లా—నాన్న పెళ్లన్నట్లుగా మాట్లాడతావేమిటయ్యా!

పద్మ:మంచి గుర్నాథంగారే—

కమల:అమ్మయ్య—నాన్నచేసుకోడంలేదు గద.

హను: సదాశివుడుగారెప్పుడూ తొందరపడరు. సత్పురుషులు వారు. రాజా నప్పుకున్నాడన్న మాట. బాగుంది.

గుర్నా:విషయం చెప్పనీయరూ! నా పెళ్లే నన్న ధోరణిలో మొదలెట్టి, మావాళ్లమీద పరీక్ష చెయ్య—అని కొత్త నాటకం తొక్కమని సూచించారు సదాశివుడుగారు. తండ్రీకొడుకులు, గంట వాదించుకున్నారు. చెప్తా వినండి. (సదాశివుడుగారు, రాజా మాట్లాడుకున్నట్లుగా అభినయం చేసి చూపుతాడు)

'నేను పెళ్లి చేసుకోను.

'పెళ్లి లేకుండా రహస్యంగా స్నేహం సాగించి, ఆ పిల్ల జీవితం పాడు చెయ్యడానికి సిద్ధపడతావా?'

'నాకు తెలీదు పలానా పిల్లని'

'తెలుసుకోకుండా వ్యవహారం ఎలా సాగించావు—ఆ పిల్లలో మంచి లక్షణాలు నువ్వు ప్రేమించదగ్గ గుణాలు వున్నాయి గనక స్నేహం చేశావు. వాళ్ల కులం, అంతస్తు తెలియగానే, ఆ గుణాలన్నీ పోతాయా? వారి అంతస్తు మన దానికంటే మెరుగే.... నీ చదువులు, అక్కయ్యల పెళ్లిళ్లు వాళ్ల దగ్గరనుండి ఋణంగా తీసుకుంటే జరిగాయి. 'అది మరీ హేయం,నీచం'.

ఆ 'చదువు వదిల్చుకోగలవా? పొడవడం, నక్క పిల్లల హక్కనుకోకు. నేనూ పొడుస్తాను. నేను సూరమ్మని చేసుకొంటే నీ తండ్రిని కావడం మానను గదా.'

'ఘోరం— ఏమ్మాటలివి—ఆఖరికి సూరమ్మ కూతుర్నా?!

"సూరమ్మ కూతురుకాదు.సూరమ్మకి పుట్టలేదు. దూరపు బంధువుల పిల్లని, దాని తెలివి, మంచితనం చూచి, ఆదుకునే వారు లేకుంటే, తాను చేరదీసి, చదువు చెప్పించింది."

'అయితే నాఅభ్యంతరం లేదు."

ఇంతలో మణెమ్మ అడ్డం వచ్చి, కట్నంకింద సూరమ్మకివ్వవలసిన బాకీ చెల్లు పెట్టడానికి వీల్లేదంది.అప్పుడునేనొకఅమూల్యమైన సలహా ఇచ్చాను. దానితో వ్యవహారం పరిష్కారమైంది.

హను:ఏమిటండదీ—మీరెల్లాగైనా యుక్తి పరులు.

గుర్నా:సదాశివుడుగారు ఇంకేమీ సూరమ్మకివ్వనక్కరలేదు. ఆ నోట్లు చించేస్తానంది ఈ పెళ్లి జరిగితే. ఎటొచ్చీ, అందులో సగం సొమ్ము, ఆడబడుచుల లాంఛనంగా ముట్టచెప్పాలి మామగారు. కట్నం గొడవలేదు. కాబట్టి సదాశివుడి గారిని సాయంత్రం సన్మానంలో వచ్చేసొమ్ములో మూడోవంతు వారి కొడుకులకు, కుమార్తెలకు, కొత్తకోడలకు ముడుతుంది. మిగతాది సొమ్ము వదిలి వెయ్యండి—ప్రజా క్షేమానికి, దాన ధర్మాలకి వినియోగం అవుతుంది.

కమల:అమ్మయ్య—పోనీలెండి.

పద్మ:అల్లాగైతే అభ్యంతరం లేదు. మామగారెల్లాగైనా మంచివారు.

కేశ:తమ్ముడికీ, నాన్నకి ఇష్టమైతే నాకూ అభ్యంతరంలేదు.

రంగా:బాగుందండి— అన్నివిధాలా సంతృప్తికరంగా పరిష్కారమైంది. ఇంకవారితో నా పరిచయం వుంది. రండి వెడదాం.

గుర్నా:మనం వెళ్ల నక్కరలేదు. వారే వస్తున్నారు.

ఆనం:వస్తున్నారా? ఎక్కడ—పదండి. ఒక్క సలహాముందు షష్ఠిపూర్తి జరిపించి ఆసొమ్మే దొరబట్టి, ఆపైన పెళ్లి కానివ్వడం మెరుగేమో—ఆలోచించండి.

కమల:కుటుంబ మర్యాద, పేరు ప్రతిష్టలకోసం ఇదయ్యాంగాని, మాకు నిజంగా ఈ లాంఛనాలు బహుమతులు కావాలనుకున్నారా?

పద్మ:బాగా చెప్పావ్. ఏదో వారినుంచి ఆశించే తాపత్రయ పడ్డాం. అరవైయేళ్లొచ్చిండి నాక, ఏం పొరబాటు పని చేస్తాననీ.

ఆనం:మామగారికి నిజంగా అరవైలేవు. ఆయన నిత్యయవ్వనుడు. ఎందుకంటారా.ఆయన అరవైయేళ్ళలోనూ, ఇరవైఏళ్లు నిద్ర, మూడేళ్లు తిండిలోనూగడిచాయి. ఆ ఇరవై మూడు మినహాయిస్తే వయస్సు ముప్పై ఏడేగా—

కేశ:వాళ్లెద్దూ నీవూ, నీవేళాకోళమూను. నీకూ ఏదో ముట్టచెబుతాంలే—ఏదో తోటూ సంపుకావాలంటున్నావుగ.

ఆనం:నేను మట్టుకు ఈ సందర్భంలో స్వీకరించను. ఎందుకంటారా—ఈ పెళ్లివెనకాల ఆదర్శకరమైన సూత్రాన్ని ఆమోదించక, దానివల్ల మనకొచ్చే డబ్బుకి తాపత్రయపడి ఆమోదించామని వారికి తెలిస్తే మళ్లా ఈ పెళ్లివద్దంటూ కూర్చుంటారేమో.

కమ:అవేమ్మాటలు బావా—మాకేమీ అక్కర్లేదంటున్నాంగా.

ఆనం:మరిపిల్లని గురించి అంత హైరాణపడటం దేనికో. సూరమ్మని ఆడిపోశారు.మీ నాన్నని, తమ్ముణ్ణి తిట్టిపోశారు. మీ మర్యాద, గౌరవం ,మంచి చూసుకున్నారేకాని, వారి ఆనందం చూళ్లేదుగా!

హను:మీ అభిప్రాయాలు నాకు నచ్చాయి. నేనవ కూడదనుకోండి.

కేశ:ఏ లెక్చర్లు మాకొద్దు బావగారు. ఇంతకీ వాళ్లు వస్తున్నారా?

గుర్నా:ఆఁ, —రాజా, మణి, సూరమ్మ,వరాలు, శంకరయ్య,వూళ్లోనలుగురైదుగురుపెద్దలు, అందరూ కార్లల్లో బైలు దేరారు.

హను:నే వెడతాను. సాయంత్రం సన్మానసభకి ఏర్పాట్లన్నీ చెయ్యాలిగా— వార్త చూసి.....

కేశ:సందిట్లో అలజడి—వారే కాబోలు...

కమల:కార్లాగాయి—రండి.

రంగా: అయ్యవారంతా వచ్చేస్తున్నారు.

గుర్నా: అవును వచ్చేశారు రండి.

(కండువా వేసుకొని నడుస్తాడు)

రంగా:అయ్యా,— వారందరిలో సదాశివుడు గారెవరో చూపించరూ.

ఆనం:చూపించనక్కర్లేదు—మీకే తెలుస్తుంది అధునికుడై,చదువుకుని, పెద్ద కుటుంబంలో మర్యాదగా పెరిగి, తనుచెయ్యదలచిన పని చెయ్యనప్పుడు ఆ సంస్కారంతో కూడుకొన్న పని, కుమారునిచేత, చేయించిన అధునిక మనస్తత్వంగల తండ్రి ఎవరో సులువుగా గుర్తుపట్టగలరు.

(అందరూ ఆటుకేసి చూస్తూ ఆత్రంతో నడుస్తుండగా తెరపడుతుంది.)

సంపూర్ణము